వజీర్ చంద్

వెర్సస్

హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రం

(సంబంధిత అప్పీల్‌తో పాటు)

1954

ఏప్రిల్ , 22

[మెహర్ చంద్ మహాజన్‌ప్రధాన న్యాయమూర్తి. ముఖర్జీ, వివియన్ బోస్, భగవతి మరియు వెంకటరామ అయ్యర్ న్యాయమూర్తులు.]

*భారత రాజ్యాంగం , ఆర్టికల్ లు 19, 31, 370 – కోడ్ ఆఫ్ క్రిమినల్ ప్రొసీజర్ (చట్టం V ఆఫ్1898) సెక్షన్లు 51, 96, 98, 165, 523 – కోడ్ లోని సెక్షన్లు 51, 96, 98 మరియు 165 ద్వారా అనుమతి పొందని ఆస్తులను జప్తు చేయడం రాజ్యాంగంలోని ఆర్టికల్ 19, 31 ప్రకారం ప్రాథమిక హక్కులను ఉల్లంఘిస్తుందా – అటువంటి కేసులో కోడ్ లోని సెక్షన్ 523 కింద దరఖాస్తు కొట్టివేత యొక్క ప్రభావం – ఆర్టికల్ 370 యొక్క ప్రభావం.*

క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ , 1898 లోని 51, 96, 98, 165 సెక్షన్లలో భారత పోలీసులు సోదా మరియు జప్తు చేసుకోవడానికి సంబంధించిన నిబంధనలు ఉన్నాయి. ఈ సెక్షన్లు ఏవి కేసు యొక్క వాస్తవాలకు మరియు పరిస్థితులకు వర్తించదు.

పైన పేర్కొన్న చట్టం కింద లేదా మరే ఇతర చట్టం కింద అనుమతించని పౌరుల ఆస్తిని భారత పోలీసులు జప్తు చేసుకోవడం భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 19 మరియు ఆర్టికల్ 31 కింద హామీ ఇవ్వబడిన పౌరుల ప్రాథమిక హక్కులను ఉల్లంఘించడమే అవుతుంది. అలా తన సరుకులను జప్తు చేసుకున్న పౌరుడు సెక్షన్ 523 కింద దరఖాస్తు చేసుకున్నా, ఈచట్టంలు ద్వారా ప్రభావితం కాలేదు, అతని దరఖాస్తును మేజిస్ట్రేట్ వారు కొట్టివేసినారు.

ఆర్టికల్ 370 నిబంధనల దృష్ట్యా జమ్ముకశ్మీరులో జరిగిన నేరాన్ని భారతదేశంలో పోలీసులు దర్యాప్తు చేయగలరా అనేది అనుమానమే.

సివిల్ అప్పీల్ అధికార పరిధి: సివిల్ అప్పీల్ లు నం. 129 మరియు 130 ఆఫ్ 1952

సిమ్లాలోని హిమాచల్ ప్రదేశ్ రాష్ట్ర జ్యుడిషియల్ కమీషనర్ కోర్టు సివిల్ మిస్సి. పిటిషన్లు 12 మరియు 16 ఆఫ్ 1951, నందు 1951 డిసెంబర్ 26వ తేదీ నాటి తీర్పు మరియు ఉత్తర్వుల నుండి ప్రత్యేక అనుమతి ద్వారా అప్పీళ్లు చేయబడినది .

*అచ్రూ రామ్*, (*పి. ఎస్. సఫీర్* మరియు *హర్బన్స్ సింగ్*, అతనితో పాటు) అప్పీలుదారుల తరపున.

*సి. కె. డాఫ్తారీ* , *సొలిసిటర్ జనరల్ ఫర్ ఇండియా* (*ఆర్. గణపతి అయ్యర్*, అతనితో పాటు) ప్రతివాది నెం.1 తరపున.

1954. ఏప్రిల్ 22. కోర్టు ఇచ్చిన తీర్పు వెలువరించినది,

**మెహర్ చంద్ మహాజన్ ప్రధాన న్యాయమూర్తి**. – రాజ్యాంగంలోని ఆర్టికల్ 226 ప్రకారం మాన్ డమస్ మరియు సెర్టియోరారీ రిట్ల జారీనీ కోరుతూ వచ్చిన రెండు దరఖాస్తులను జ్యుడీషియల్ కమీషనర్ , హిమాచల్ ప్రదేశ్ 1951 డిసెంబర్ 26న తిరస్కరించిన ఉత్తర్వులకు వ్యతిరేకంగా ప్రత్యేక అనుమతి ద్వారా దాఖలు చేసిన రెండు అనుబంధ అప్పీళ్లు ఇవి.

ఈ రెండు అనుబంధ అప్పీళ్లకు కారణమైన రెండు పిటిషన్లకు దారితీసే వాస్తవాలు ఇవే: త్రిలోక్ నాథ్ అనే వ్యక్తి హిమాచల్ ప్రదేశ్ లో 1949లో ఔషధ మూలికల వెలికితీత , సేకరణ, ఎగుమతుల కోసం "హిమాచల్ డ్రగ్ నర్సరీస్ " పేరుతో వ్యాపారాన్ని నడుపుతున్నాడు. అతను జమ్మూ కాశ్మీర్ రాష్ట్రానికి చెందిన ప్రభు దయాళ్ మరియు గౌరీశంకర్ లకు "ది కాశ్మీర్ వుడ్స్" పేరుతో మరియు శైలిలో ఆరాష్ట్రంలో నిర్వహించే కలప వ్యాపారంలో భాగస్వామిగా ఉన్నాడు. చంబాలో వ్యాపారం తన ప్రత్యేక వ్యాపారమని , దానితో భాగస్వామ్య సంస్థ "ది కాశ్మీర్ వుడ్స్ " కు ఎటువంటి సంబంధం లేదని ఆయన ఆరోపించారు. ప్రభు దయాళ్ కేసు ఏమిటంటే , "ది కాశ్మీర్ వుడ్స్" అనే సంస్థను తన ఏకైక యాజమాన్య సంస్థగా 1943 లో అతను ప్రారంభించాడని , తరువాత అతను త్రిలోక్ నాథ్ మహాజన్ ను భాగస్వామిగా తీసుకున్నాడని , 1949 లో సర్దార్ భగవాన్ సింగ్ ఈ సంస్థ యొక్క భాగస్వాములను క్రూడ్ డ్రగ్స్ మరియు మూలికల

శ్రేణిని చేపట్టడానికి ప్రేరేపించాడని, భగవాన్ సింగ్ భాగస్వాములలో ఒకరిగా "ది కాశ్మీర్ వుడ్స్" యొక్క అనుబంధ సంస్థగా "హిమాచల్ డ్రగ్ నర్సరీస్" అనే కొత్త సంస్థను ప్రారంభించారని, ప్రాథమిక పరిశీలన తరువాత ఈ పనిని చంబాలో చేపట్టాలని నిర్ణయించారని మరియు ఈ నిర్ణయానికి అనుగుణంగా జమ్మూ సంస్థ తరఫున రెండు అటవీ డివిజన్ల రెండు లీజులు తీసుకున్నారు , ఒకటి భగవాన్ సింగ్ పేరు మీద మరియు మరొకటి త్రిలోక్ నాథ్ పేరు మీద ఉంది, అయితే ఈ వ్యవస్థ కోసం నిధులను జమ్మూలోని మాతృ సంస్థ సరఫరా చేసింది. ఆ తరువాత త్రిలోక్ నాథ్ తన అన్న వజీర్ చంద్ "కాశ్మీర్ వుడ్స్" అనే సంస్థలో రూ.30,000 బోగస్ పెట్టుబడి పెట్టినట్లు చూపించి జమ్మూ పుస్తకాలను తారుమారు చేశాడని , ఆ పుస్తకాలను తారుమారు చేయడం ద్వారా , కొన్ని ఒప్పందాలును కుదుర్చుకోవడం ద్వారా త్రిలోక్ నాథ్ వజీర్ చంద్ ను "హిమాచల్ డ్రగ్ నర్సరీస్ " ఏకైక యజమానిగా చేసి చంబాలోని సంస్థ ఇతర భాగస్వాములకు తెలియకుండా తనకు బదిలీ చేశాడని ఆరోపించారు. ఈ వాదనలను వజీర్ చంద్ లేదా త్రిలోక్ నాథ్ అంగీకరించలేదు. వారి వాదన ఏమిటంటే , త్రిలోక్ నాథ్ చంబా సంస్థకు ఏకైక యజమాని , అతను చంబా అటవీ శాఖ నుండి జమ్మూ సంస్థ కొరకు కాకుండా తన పేరు మీద లీజులు పొందాడని , మొదట 1949 సంవత్సరంలో, తరువాత 1950 సంవత్సరంలో, తన వద్ద సొంత పెట్టుబడి లేనందున , అతను తన సోదరుడి నుంచి రూ. 30,000 మొత్తాన్ని అప్పుగా తీసుకుని ఈ వ్యాపారంలో తనతో భాగస్వామ్యం ఏర్పరుచుకున్నాడని , ఆ తర్వాత పెట్టుబడిలో తన వాటాను ఇవ్వలేకపోవడంతో 1950 ఆగస్టు 31న ఆ భాగస్వామ్యంను రద్దుచేసి , రూ.20,000 మొత్తాన్ని పరిగణనలోకి తీసుకుని త్రిలోక్ నాథ్ 1950 డిసెంబర్ 10న స్టాంప్ వేయబడిన దస్తావేజు ద్వారా రద్దు చేయబడినది , చంబా సంస్థలోని తన అన్ని హక్కులను విడిచిపెట్టి వజీర్ చంద్ కు బదలాయించారు దానితో అతను చంబాలో ఈసంస్థకు చెందిన అన్ని వస్తువులకు ఏకైక యజమాని అయ్యాడు మరియు అవి అతని ఆధీనంలోకి వచ్చాయి.

త్రిలోక్ నాథ్ ఆదాయపు పన్ను అధికారుల ముందు సమర్పించడానికి డూప్లికేట్ ఖాతాలను సిద్ధం చేశాడని, భారతీయ శిక్షాస్మృతిలోని సెక్షన్ 406 కింద అతను దుర్వినియోగానికి పాల్పడ్డాడని ప్రభు దయాళ్ 1951 ఏప్రిల్ 3 న జమ్మూలోని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ కేసును విచారణకు తీసుకున్న జమ్ముకశ్మీర్ రాష్ట్ర పోలీసులు దర్యాప్తు కోసం సబ్ ఇన్ స్పెక్టర్ ఆఫ్ పోలీస్ అమర్ నాథ్ ను నియమించారు. విచారణ సందర్భంగా జమ్మూ పోలీసులు 1951 ఏప్రిల్ 25, 26 తేదీలలో చంబాకు వచ్చి చంబా పోలీసుల సహాయంతో సుమారు రూ. 35,000 విలువ చేసే వజీర్ చంద్ లేదా అతని మనుషుల భౌతిక

ఆధీనంలో ఉన్న 269 ఔషధ మూలికల బస్తాలను , ఏ మేజిస్ట్రేట్ లేదా మరే ఇతర సమర్థ అధికారులకు నివేదించకుండా లేదా ఉత్తర్వులు పొందకుండా జప్తు చేసుకున్నారు. హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రంలోని వివిధ స్టేషన్లలో వివిధ సూపర్ దరి లకు సరుకులను అందజేశారు. ఈ జప్తులపై తీవ్ర నిరసన వ్యక్తం చేస్తూ , తీసుకున్న చర్య చట్టవిరుద్ధమని , అధికార పరిధి లేనిదని , సరుకులను విడుదల చేయాలని వజీర్ చంద్ చేసిన విజ్ఞప్తులు ఫలించలేదు.

1951, జూలై మొదటి వారంలో , చంబా పోలీసులు మరో సారి , జమ్మూ పోలీసుల ప్రోద్బలంతో , వజీర్ చంద్ వద్ద ఉన్న 25 బస్తాల *ధూప్* ను జప్తు చేసుకున్నారు మరియు వీటిని కూడా ఆదే సూపర్ దరి లకు అప్పగించారు. 1951 జూలై 19 న జిల్లా మేజిస్ట్రేట్ జమ్మూ "హిమాచల్ డ్రగ్ నర్సరీ " నుండి జప్తు చేసుకున్న సరుకులను జమ్ముకశ్మీర్ రాష్ట్ర పోలీసులకు అప్పగించాలని చంబా జిల్లా మేజిస్ట్రేట్ వారికి లేఖ రాశారు. ఈ అభ్యర్థనను ఇంతవరకు పాటించలేదు.

1951 ఆగస్టు 21న వజీర్ చంద్ భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 226 ప్రకారం సిమ్లాలోని హిమాచల్ ప్రదేశ్ రాష్ట్ర జ్యుడీషియల్ కమీషనరుకు జప్తు చేసుకున్న సరుకులను విడుదల చేయాలని , ఈసరుకుల అప్పగింతకు సంబంధించి ఎలాంటి ఆదేశాలు జారీ చేయవద్దని ప్రతివాదులను ఆదేశిస్తూ ఒకటి లేదా అంతకంటే ఎక్కువ అదే తరహా రిట్ లు మాన్ డమస్ జారీ చేయాలని మొదటి ధరఖాస్తును దాఖలు చేశారు. ధరఖాస్తు విచారణలో ఉండగా జమ్మూ పోలీసుల ప్రోద్బలంతో చంబా పోలీసులు మరో 45 మణుగుల ఔషధ మూలికలను జప్తు చేసుకున్నారు. ఈ జప్తును సవాలు చేస్తూ 1951 సెప్టెంబరు 20న రాజ్యాంగంలోని ఆర్టికల్ 226 కింద రెండో పిటిషన్ దాఖలైంది.

జ్యుడీషియల్ కమిషనర్ ఈ రెండు పిటిషన్లను ఒకే తీర్పుతో పరిష్కరించారు. పిటిషనర్ కోరిన ఉపశమనాలను ఇవ్వడానికి ఆయన నిరాకరించారు. ఆయన తీర్పులోని ఈ క్రింది ఉల్లేఖనను బట్టి ఈ నిర్ణయం యొక్క ఆధారం తెలుస్తుంది: –

"ఆ ఖాతా పుస్తకాల్లోని ఎంట్రీలు నిజమైనవా లేక నకిలీవా , లేదా వజీర్ చంద్ హక్కుపై ఆ ఎంట్రీల ప్రభావం ఏమిటో తెలుసుకోవడానికి లేదా వజీర్ చంద్ ఏర్పాటు చేసిన ఒప్పందాలు నిజమైనవా లేదా

పరిశీలన కోసం, ఈ వ్యక్తులు మరియు వారి వారి ఆరోపణలకు మద్దతుగా వారు సమర్పించడం అవసరం అని భావించే సాక్షులు , సాక్షి బోనులో హాజరు కావడం అవసరం. పిటిషనర్ల తరపున వజీర్ చంద్ , హిమాచల్ డ్రగ్ నర్సరీలకు చెందినట్టు చెప్పబడిన కొందరు ఉద్యోగులు , ప్రతివాదుల తరఫున ప్రభు దయాళ్, గౌరీశంకర్, భగవాన్ సింగ్ , జమ్ముకశ్మీర్ పోలీసులకు చెందిన ఒక హెడ్ కానిస్టేబుల్ ఇరు పక్షాల తరపున పలు అఫిడవిట్లు దాఖలయ్యాయి. కానీ ఆ అఫిడవిట్లలోని అంశాల్లోని నిజానిజాలు , అసత్యాలను క్రాస్ ఎగ్జామినేషన్ కు గురికాకుండా నిర్ధారించలేం.... జప్తు చేసుకున్న సరుకులపై పిటిషనర్లు తమకు ఎలాంటి హక్కు , టైటిల్ లేదా ప్రయోజనం ఉందని నిరూపించడంలో విఫలమయ్యారని చెప్పేంత వరకు నేను వెళ్లను. ప్రస్తుత సంక్షిప్త విచారణలో అలా చేయడం సమంజసం కాదు. అయితే ఈ కోర్టు తన ముందు ఉంచిన అంశాల ఆధారంగా , లేదా ఈ సంక్షిప్త విచారణలో ఉంచగల అంశాల ఆధారంగా , పిటిషనర్లు కోరిన ఉపశమనాలను పొందే హక్కు ఉందో లేదో తెలుసుకోవడం సాధ్యం కాదని ఖచ్చితంగా చెప్పాలి. కాబట్టి వారికి సరైన పరిష్కారం భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 226 కింద పిటిషన్ ద్వారా కాదు, వారికి అందుబాటులో ఉండే మరే ఇతర చర్య ద్వారా, ఉదా: సివిల్ దావా ద్వారా."

జప్తుల చట్టబద్ధతను నిర్ధారించడానికి, పిటిషనర్ యొక్క ప్రాథమిక హక్కుల ఉల్లంఘన జరిగినదా లేదా అనే విషయాన్ని నిర్ధారించడానికి జప్తు చేసిన సరుకుల హక్కు మూలం యొక్క నిజమైన స్వభావాన్ని నిర్ణయించడం అవసరమని , దీనిని నిర్ధారించే వరకు పిటిషనరుకు ఎటువంటి ఉపశమనం ఇవ్వలేమని గౌరవ జ్యుడీషియల్ కమిషనర్ భావించడం తప్పు అని మాముందు వాదించారు. ఈ విదంగా వాదించబడినది,: జప్తు చేయబడిన సరుకులు పిటిషనర్ లేదా అతని సేవకుల అధీనంలోను , చంబా సంస్థ లోని సరుకులు త్రిలోక్ నాథ్ లేదా వజీర్ చంద్ యొక్క ప్రత్యేక నియంత్రణలో ఉందని , అయితే వజీర్ చంద్ మోసపూరితంగా స్వాధీనం చేసుకున్నాడా అనే ప్రశ్నను నిర్ధారించడం ఈవిచారణకు సంబంధించినది కాదని , పరిగణనలోకి తీసుకోవాల్సిన ఏకైక అంశం జప్తులు చట్టం యొక్క అధికారపరిధిలో జరిగినదా లేదా మరో విధంగానా , మరియు ఏదైనా చట్టంలోని నిబంధనల ప్రకారం వాటికి మద్దతు లేకపోతే , అలా జప్తు చేసుకున్న సరుకులను పునరుద్ధరించాలని ఆదేశిస్తూ మాన్ డమస్ యొక్క రిట్ జారీ చేయాలి అని వాదించారు.

ఈవాదనలు బాగా స్థాపించబడినట్లు మాకు అనిపిస్తోంది. ప్రతివాదుల తరపున హాజరైన సొలిసిటర్ జనరల్ క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ లేదా మరే ఇతర చట్టంలోని ఏనిబంధనల కిందనైనా జమ్మూ

పోలీసుల ప్రోద్భలంతో చంబా పోలీసులు ఈసరుకులను జప్తు చేసుకునే అధికారం గురించి మాదృష్టికి తీసుకురాలేకపోయారు. ఈజప్తులు ఏమేజిస్ట్రేట్ యొక్క ఆదేశాల మేరకు జరగలేదు. చంబాపోలీసులు తనిఖీలు చేసి సరుకులను జప్తు చేసుకోవడానికి అధికారం ఇచ్చే క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ నిబంధనలు సెక్షన్లు 51, 96, 98 మరియు 165. అయితే దేనికీ ఈకేసు వాస్తవ పరిస్థితులకు ఈ సెక్షన్లు ఏవీ వర్తించవు. సెక్షన్ 51 కొన్ని సందర్భాల్లో అరెస్టయిన వ్యక్తుల తనిఖీకి అధికారాన్ని ఇస్తుంది. ఈ 1కేసులో చంబా పోలీసులకు కాగ్నిజబుల్ నేరం జరిగినట్లు ఎటువంటి నివేదిక ఇవ్వబడలేదు మరియు అక్కడ ఏమేజిస్ట్రేట్ ముందు ఫిర్యాదు చేయబడలేదు మరియు తనిఖీ చేయడానికి లేదా ఏవ్యక్తినైనా అరెస్టు చేయడానికి చంబా మేజిస్ట్రేట్ వారు ఎటువంటి వారెంట్ జారీ చేయలేదు ; అలాంటప్పుడు 51, 96, 98 సెక్షన్లు ఈ కేసుకు వర్తించవు. సెక్షన్ 165 మళ్ళీ ఈ కేసు యొక్క పరిస్థితులకు ఆకర్షించబడదు , ఎందుకంటే ఒక పోలీస్ స్టేషన్ ఇన్చార్జి అధికారికి , అతను దర్యాప్తు చేయడానికి అధికారం ఉన్న ఏదైనా నేరంపై దర్యాప్తు చేయుటకు సహేతుకమైన కారణాలు ఉన్నాయని భావిస్తే అతను ఇన్చార్జిగా ఉన్న పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కడైనా విచారణ చేయడానికి , లేదా తన అభిప్రాయంలో అటువంటిది అనవసరమైన జాప్యం లేకుండా పొందలేమని , అటువంటి అధికారి , తన నమ్మకానికి సంభందించిన ఆధారాలను లిఖితపూర్వకంగా నమోదు చేసిన తరువాత మరియు అటువంటి రాతపూర్వకంగా పేర్కొన్న తరువాత , సాధ్యమైనంత వరకు, అటువంటి వాటి కోసం స్టేషన్ పరిధిలో ఏప్రదేశంలోనైనా తనిఖీ చేయవచ్చు , లేదా తనిఖీకి కారణం కావచ్చు . జమ్ముకశ్మీర్ పోలీసులకు ఫిర్యాదు చేసిన ఈనేరంపై దర్యాప్తు చేసే అధికారం చంబా పోలీసులకు లేదు. రాజ్యాంగంలోని 370వ అధికరణ లోని నిబంధనల దృష్ట్యా జమ్ముకశ్మీర్ లో జరిగిన ఏ నేరానైనా హిమాచల్ ప్రదేశ్ లోని పోలీస్ స్టేషన్ ఇన్ చార్జి అధికారి దర్యాప్తు చేయగలడా అనేది అనుమానమే. సెక్షన్ సూచించిన పద్ధతిని పాటించలేదు. హిమాచల్ ప్రదేశ్ భూభాగంలో జమ్మూ కాశ్మీర్ లో జరిగిన నేరంపై ఎటువంటి చట్టం యొక్క అధికారపరిధి లేకుండా లేదా ఏదైనా చట్టం యొక్క అధికారం కింద జారీ చేయబడిన మేజిస్ట్రేట్ ఆదేశాల ప్రకారం దర్యాప్తు చేయడానికి జమ్మూ కాశ్మీర్ పోలీసులకు ఎటువంటి అధికార పరిధి లేదా అధికారము లేదు. అలాంటి అధికారాలేవీ మాముందు పేర్కొనబడలేదు. ఈ మొత్తం వ్యవహారం ఏమేజిస్ట్రేట్ వారికి సంబంధం లేకుండా కశ్మీర్ పోలీసు అధికారులకు, చంబా పోలీసులకు మధ్య జరిగిన రహస్య వ్యవహారం. కాశ్మీర్ మరియు చంబా పోలీసులు అనుసరించిన విధానం చట్టంలోని నిబంధనలను పూర్తిగా ఉల్లంఘించ బడినదని మరియు ఏచట్టపరమైన అధికారపు ముసుగులో సమర్థించలేమని స్పష్టమవుతోంది. పిటిషనర్ లేదా అతని సేవకుల వద్ద నుంచి ఈ

సరుకులను జప్తు చేసుకోవడం రాజ్యాంగంలోని ఆర్టికల్ 19, ఆర్టికల్ 31 ప్రకారం అతని ప్రాథమిక హక్కులను ఉల్లంఘించడమే , రాజ్యాంగంలోని ఆర్టికల్ 226 ప్రకారం ఆయనకు ఉపశమనం కల్పించాల్సింది.

ఈ కేసులో సొలిసిటర్–జనరల్ కోరేదేమిటంటే , ప్రభు దయాళ్ ఆరోపణపై , చంబాలో జప్తు చేసుకున్న సరుకులు జమ్మూలో జరిగిన నేరానికి సంబంధించినవి మరియు నేరం జరిగిన సరుకులు కావడంతో, వాటిని జప్తు చేసుకునే హక్కు పోలీసులకు ఉందని , వాటిలో వజీర్ చంద్ కు ఎటువంటి చట్టపరమైన హక్కు లేదని పేర్కొన్నారు. అదే నిజమైతే , వ్యక్తి వద్ద ఉన్న సరుకులు , అవి చట్టబద్ధంగా తన ఆధీనంలో లేకపోతే ఆ సరుకులను చట్టబద్ధ అధికారం కింద తప్ప జప్తు చేసుకోలేరు , అటువంటి అధికారం లేనప్పుడు వజీర్ చంద్ వాటిని కోల్పోలేదు. ఈ రికార్డులో ఉంచిన ఆధారాలను బట్టి స్పష్టమవుతోంది, చంబాలోని సంస్థ జమ్మూ భాగస్వామ్య సంస్థలో భాగమని ప్రభు దయాళ్ తన ఆరోపణలను (దీని వాస్తవాన్ని ఖండించారు) మరియు భాగస్వాములలో ఒకరైన త్రిలోక్ నాథ్ , వజీర్ చంద్ కు ఆస్తిని స్వాధీనపరిచే హక్కు లేదని రుజువు చేసేంత వరకు , ఈ ఆస్తికి సంబంధించి సెక్షన్ 406 కింద కూడా ఎలాంటి నేరం జరిగింది అని చెప్పలేం. నిందితుల్లో ఎవరినీ జమ్మూలోని మేజిస్ట్రేట్ ముందు సవాలు చేయకుండా , మేజిస్ట్రేట్ నుంచి అప్పగింత ఉత్తర్వులు పొందకుండా (నేరం అప్పగించదగినది అయితే) జమ్మూ పోలీసులు చంబాకు వెళ్లి చంబా పోలీసుల సహాయంతో సరుకులను జప్తు చేసుకుని జమ్మూ జిల్లా మేజిస్ట్రేట్ చంబా జిల్లా మేజిస్ట్రేట్ కు రాసిన అభ్యర్థన లేఖ ద్వారా జమ్మూకు తీసుకువెళ్లే ప్రయత్నం చేయాలేరు.

చివరగా పిటిషనర్ క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ లోని సెక్షన్ 523 కింద మేజిస్ట్రేట్ వారికి దరఖాస్తు చేశారని, ఆ దరఖాస్తును కొట్టివేశారని , ఆ ఉత్తర్వులకు వ్యతిరేకంగా పునఃసమీక్ష పిటిషన్ ఇంకా పెండింగులో ఉందని , మరో పరిష్కారం తీసుకున్నప్పుడు ఆర్టికల్ 226ను వినియోగించలేరని వాదించారు. ఈకేసు వాస్తవ పరిస్థితులకు సెక్షన్ 523 వర్తించదని, ఈ సరుకులను పిటిషనరుకు తిరిగి ఇచ్చే అధికార పరిధి మేజిస్ట్రేట్ వారికి లేనందున ఈవాదనను కొనసాగించలేము. రెండోది, ఈ కేసు నందు సెక్షన్ 523 ప్రకారం పిటిషనరుకు ఉపశమనం కలిగించే అధికారపరిధి లేదనే కారణంగా పునర్వమర్శ దరఖాస్తు కొట్టివేయబడింది.

పైన తెలిపిన కారణాల వలన మేము ఈ అప్పీలును అనుమతిస్తున్నాము , జ్యుడీషియల్ కమిషనర్ ఉత్తర్వులను రద్దు చేస్తున్నాము మరియు పోలీసులు జప్తు చేసిన సరుకులను పిటిషనరుకు పునరుద్ధరించాలని ఆదేశిస్తూ తగిన రిట్ జారీ చేయమని ఆదేశిస్తున్నాము. అప్పీలుదారుడు అప్పీళ్లకు మరియు జ్యుడిషియల్ కమీషనర్ కోర్టులో అతను చేసిన ఖర్చులను కలిగి ఉంటాడు.

అప్పీలు అనుమతించబడింది.